నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023

SURYAPET

పేజీలు : 12
PAGES


# చెప్పినట్టే అభివృద్ధి చేశాం

సూర్యాపేట 2014కు ముందు ఎట్లుండే.. ఇప్పుడెట్లయ్యింది ?

ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం..

కాంగ్రెస్, బీజేపోళ్లు చేసినవేమైనా కనబడుతున్నయా..?




సూర్యాపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారానికి పెద్ద ఎత్తున హాజరైన జనం, మాట్లాడుతున్న ఆ పార్టీ అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

- కాంగ్రెస్, బీజేపీ హామీలు నెరవేరుతయన్న నమ్మకం ఉందా?
- సీఎం కేసీఆర్ చెప్పిన దానికంటే ఎక్కువే అభివృద్ధి జరిగింది
- సిండికేట్ దందాలు, రౌడీ రాజకీయాలను రూపుమాపినం
- పదేండ్లలో సూర్యాపేటను సుందరంగా తీర్చిదిద్దుకున్నం
- మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో రోడ్ షో.. పలు సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు
- మార్నింగ్ వాకర్స్‌తో మాటామంతి

12లో..

2014కు ముందు సూర్యాపేట ఎట్లుందో, ఇప్పుడెట్లయ్యిందో ప్రజలు కండ్లారా చూస్తున్నారని, చెప్పిన దానికంటే ఎక్కువే అభివృద్ధి చేశామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ రూపొందించిన మ్యానిఫెస్టోతోపాటు తాను సూర్యాపేట కోసం ప్రత్యేకంగా తయారు చేసిన మ్యానిఫెస్టోలోని హామీలన్నీ అమలు చేశామని తెలిపారు. ఎన్నో ఏండ్లు పాలించిన కాంగ్రెస్‌తోపాటు బీజేపీ నాయకులు ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమన్నా కనపడుతున్నదో.. ఆ పార్టీలు కొత్తగా ఇచ్చే హామీలు నెరవేరుతాయన్న నమ్మకం ఉందో.. ప్రజలు ఆలోచించాలన్నారు. సూర్యాపేటలో శనివారం చేపట్టిన భారీ రోడ్‌షోలో మంత్రి ప్రసంగించారు. సిండికేట్ దందాలు, రౌడీ రాజకీయాలను రూపుమాపి ప్రశాంత వాతావరణాన్ని ఏర్పరుచుకున్నామని, మరోమారు అరాచక శక్తులు వస్తున్నాయని, వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

*– సూర్యాపేట టౌన్, నవంబర్ 25*

## పని చేసే వాళ్లను ఆదరించండి



నూతనకల్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న నమస్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కిశోర్ కుమార్

సీఎం కేసీఆర్‌తోనే ప్రజా సంక్షేమం

కాంగ్రెసోళ్లు కరెంట్ ఇవ్వరు.. రైతు బంధు ఇవ్వరు

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజలకు పూర్తి విశ్వాసం

నూతనకల్ మండలంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారం

9లో..

## కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని చూపించాలి



కోదాడలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్. చిత్రంలో బీఆర్ఎస్ నేత శశిధర్‌రెడ్డి

4లో..

ఐదేండ్లలో కోదాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశా

విచ్ఛిన్న శక్తులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

మీ బిడ్డగా నేనున్నా.. మరోసారి ఆశీర్వదించండి

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్

## రైతు బంధు సాయం @13 వేల కోట్లు




12వ సారి పంపిణీకి రంగం సిద్ధం

పెట్టుబడి సాయం పంపిణీకి ఒకే చెప్పిన ఈసీ

8లో..



ఎల్లుండి నుంచి రైతుల ఖాతాల్లో జమ

పోడు రైతులకు సైతం రైతుబంధు

ఉమ్మడి జిల్లాలో 11లక్షల మందికి లబ్ధి

మూడోసారి అధికారంలోకి వస్తే 16వేలకు పెంపునకు హామీ

రైతాంగంలో హర్షాతిరేకాలు

రాష్ట్రంలో వ్యవ'సాయం' ఆగొద్దు.. రైతు దిగులు చెందొద్దు అనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం. అందుకే ఎన్నికల సమయమైనా సరే రైతులకు పెట్టుబడి సాయం అందించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఎన్నికల సంఘం అనుమతి తప్పనిసరైంది. ప్రతి సీజన్‌లో క్రమం తప్పకుండా రైతులకు అందే సాయం కాబట్టి ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందిస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతో యాసంగి సీజన్ రైతుబంధు సాయానికి ప్రభుత్వం సిద్ధమైంది. సీజన్ ఆరంభం కావడంతో వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. నేడు, రేపు ప్రభుత్వ సెలవు దినాలు కావడంతో మంగళ వారం నుంచి రైతుబంధు డబ్బులు ఖాతాల్లో జమ కానున్నాయి. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుత యాసంగి పెట్టుబడి సాయంగా సుమారు 11 లక్షల మంది రైతులకు 1300 కోట్ల రూపాయలు అందనున్నట్లు అంచనా. వీటితో కలిపి మొత్తం 12 సీజన్లలో ఉమ్మడి జిల్లా రైతాంగానికి రూ.13వేల కోట్లు లబ్ధి చేకూరినట్లు కానున్నది. రైతుబంధు పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో రైతాంగంలో ఆనందం వ్యక్తమవుతున్నది. రైతుల పట్ల కేసీఆర్‌కు ఉన్న చిత్తశుద్ధికి ఇది తాజా నిదర్శనమని, మళ్లీ ఆయనే అధికారంలోకి రావాలని సర్వత్రా ఆకాంక్షిస్తున్నారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)*